

# నవభూమి వరంగల్

అనుబంధం

03 మార్చి ,2025 సోమవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


## కాటారంలో ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాద రావు

# జయంతి వేడుకలు

- భారీకేక్ కట్‌చేసి,పేదలకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు
- తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి అరుదైన నాయకుల్లో శ్రీపాద రావు ఒకరు
- శ్రీపాద రావు జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయం
- కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు



**కాటారం,మార్చి 2 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మాజీ స్పీకర్ దివంగత నేత దుద్దిల్ల శ్రీపాద రావు 88వ జయంతి వేడుకలు ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.కాటారం మండల కేంద్రంలోని చింతకాని క్రాస్ వద్ద గల శ్రీపాద రావు విగ్రహానికి యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో శ్రీపాద రావు విగ్రహానికి వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు.శ్రీపాదరావు స్పీకర్ గా ఎమ్మెల్యేగా మంథని నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి పనులను కొనియాడుతూ ప్రజల మనిషి గా ప్రసిద్ధి గాంచినట్లు శ్రీపాద రావు అమర్ హై అంటూ నినదిస్తూ గ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. 88 వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేయడంతో పాటు ప్రజలకు పండ్లు,స్వీట్లు,పంపిణీ చేశారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే శ్రీపాద రావు జయంతి వేడుకలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,స్పీకర్ గడ్డం ప్రసాద్ లు అతిథులుగా పాల్గొనే కార్యక్రమానికి కాటారం మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు.తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాద రావు ఒకరని వారి సేవలను గుర్తించి జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమని కాంగ్రెస్ నేతలు అన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాద రావు అని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా సమర్థ వంతంగా విధులు నిర్వహించారన్నారు.అలాంటి నాయకుని అకాల మరణం మంథని ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆశయ సాధనను ముందుకు తీసుకువెళ్ళడానికి తన తనయుడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొస్తున్నారు అని అన్నారు.తండ్రి ఆశయ సాధనలో అన్నకు తోడుగా శ్రీనుబాబు మంథని ప్రాంత ప్రజలకు అందుబాటు లో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని తెలిపారు. శ్రీపాద రావు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి,ఉప ముఖ్యమంత్రికి,మంత్రులకు మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## మాజీమంత్రి ఎర్రబెల్లి చిత్రపటానికి

# పాలాభిషేకం

**పాలకుర్తి నవభూమి మార్చి 02** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి శాతపురం గ్రామ రైతులు మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు పొలాలు ఎండిపోతున్నాయి అని మొరపెట్టుకోగా,వెంటనే మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందించి నీటిపారుదల శాఖ అధికారులతో ఫోన్ లో మాట్లాడి గోదావరి జలాలు విడుదల చేయాలని అధికారులను కోరారు.ఈ సందర్భంగా శనివారం రాత్రి నుండి 4ఎల్ కెనాల్ కాల్వ ద్వారా నీటిని విడుదల చేయగా శాతాపూరం గ్రామానికి ప్రవాహంతో గోదావరి జలాలు చేరుకున్నాయని గ్రామస్తులు తెలిపారు. ప్రవహిస్తున్న జలాలను చూసి గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసి దయన్న సేవ మరువలేనిది అని ప్రతిపక్షంలో ఉన్న ప్రజల పక్షమే దయన్నా అంటూ తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు ఏలూరి కృష్ణమూర్తి, అనగంటి సోమ నరసయ్య, నాయిని నర్సిరెడ్డి,బానోత్ రమేష్ ,బానోతు శంకర్, పసులాది పోశయ్య , పసులాది రాజు, వేల్పుల అనిల్,కంజర్ల మల్లయ్య,బీరెల్లి రవివర్మ, లచ్చయ్య, కిషను, నరేష్ , గాదరి హరీష్ బీరెల్లి వేణు తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

















# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి పరిస్థితి విషమం





**మహబూబాబాద్ టౌన్ మార్చి 2, నవభూమి:** వివిధ దినపత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చినటువంటి వార్తకు అనుగుణంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ గారి పర్యవేక్షణలో, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ధారావత్ చిట్టిబాబు అనే వ్యక్తిని పరిశీలించగా, అతని ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉందని విధి డాక్టర్ వెల్లడించారు. చిట్టిబాబు అటెండెంట్ నవీన్ వివరాల ప్రకారం, గత కొన్ని రోజులుగా ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ప్రైవేట్ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకున్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా, ఆయనను నిన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలిపారు.పరిశీలనలో భాగంగా, సంవత్సరం క్రితం నల్లెల గ్రామం, గాజే తండకు చెందిన ధారావత్ చందర్‌కు చిట్టిబాబు తన కిడ్నీ దానం చేసినట్లు తెలుస్తోంది. 2023 అక్టోబర్ 18న, హైదరాబాదులోని గచ్చిబౌలి కేర్ ఆస్పత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స జరిగింది. అప్పటి నుంచి వారు మూడు నెలల పాటు చికిత్స తీసుకున్నారు. అయితే, ఇటీవల చిట్టిబాబు మద్యం అలవాటు కారణంగా అనారోగ్యానికి గురై ఫిట్స్ రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించినట్లు సమాచారం.కురవి పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ వివరణ ప్రకారం, కిడ్నీ మార్పిడి పరస్పర అంగీకారంతోనే జరిగినదని తెలిపారు.ఈ కేసు విచారణలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, విచారణాధికారి డాక్టర్ విజయకుమార్, కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విరాజిత, ఉప యూనిట్ అధికారి వోబిలిశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో బ్రాంజ్ మెడల్‌గా రామిల్ల అనయ

**కాటారం,మార్చి 2 నవభూమి ప్రతినిధి:**తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో తేది. 02/03/25 ఆదివారం రోజున నేషనల్ చాంపియన్షిప్ కోసం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కొల్లూరు, హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో రామిళ్ళ అనయ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి మూడవ స్థానంలో నిలిచి రామిల్ల అనయ బ్రాంజ్ మెడల్ గెలుచుకుని,మార్చి 17 న గుంటూరులో జరగబోయే జాతీయ స్థాయి పోటీల కు తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపిక అయ్యింది.ఈ కార్యక్రమంలో రామారావు మాస్టర్ గేమ్స్ ఫెడరేషన్ అధ్యక్షులు,రాజు తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు,శ్రీ పవన్ కళ్యాణ్ డిల్లి పబ్లిక్ స్కూల్ చైర్మన్ హైదరాబాద్ లు పాల్గొన్నారు. కోచ్ లు డి.శ్రీనివాస్,అభిషేక్ లు అనయ కు అభినందనలు తెలియజేశారు.



## కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఉచిత మెడికల్ క్యాంప్







**మహబూబాబాద్ టౌన్ మార్చి 2, నవభూమి:** కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో మైత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో సీనియర్ ఫిజిషియన్ డాక్టర్ జి. బాలు నాయక్, ఎం.ఎస్. ఆర్థోపెడిషియన్ డాక్టర్ ఎస్. నాగార్జున రెడ్డి 105 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో షుగర్, బీపీ, కీళ్లు, ఎముకలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా గౌరవ సలహాదారు మైస నాగయ్య మాట్లాడుతూ, మైత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు తమ సమయాన్ని వెచ్చించి, రోగులకు ఉచిత సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరం విజయవంతంగా నిర్వహించిన కాళోజి వాకర్స్ అసోసియేషన్‌కు, మైత్రి హాస్పిటల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.డాక్టర్ బాలు నాయక్ మాట్లాడుతూ, కాళోజి వాకర్స్ అసోసియేషన్ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డోలి సత్యనారాయణ, ముఖ్య సలహాదారు మైస శ్రీనివాస్, అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, గూడూరు నాగేశ్వరరావు, మందాటి మధుసూదన్ రావు, రాచకొండ ఉపేందర్, హట్యా నాయక్, కోడెం శ్రీనివాస్, బూర్ల ప్రభాకర్, దామోదర్, మేడ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, జి. దేవ్ సింగ్, లింగాల సాగర్, నరసింహారావు, పూజారి వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యానికేతన్‌లో అలరించిన పాఠశాల వార్షికోత్సవం

◆ **ముఖ్య అతిథిగా హాజరైన కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి**





**కాటారం,మార్చి 2 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలోని చింతకాని క్రాస్ వద్ద గల విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శనివారం రోజున సాయంత్రం అన్యూవల్ డే ను ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా పాఠశాల విద్యార్థులు వివిధ వేషధారణలో పాఠశాల నుండి గారెపల్లి కూడలి లోని అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి,అన్ని కులాలకు,మతాలకు అతీతంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ,వేషధారణ లో నినాదాలు చేస్తూ ఉపాధ్యాయులతో కలిసి నృత్యాలు చేస్తూ ర్యాలి నిర్వహించారు. సాయంత్రం పాఠశాల ఆవరణలో వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు,డ్యాన్సు లు,చిన్నారులు ప్రదర్శించిన స్పీచ్ లు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి బాగా చదువుకోని తల్లి దండ్రులకు విద్యా సంస్థకు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. విద్య అనేది తరగని ఆస్తి అని,చదువు తోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బస్వాపూర్‌లో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

**కాటారం,మార్చి 2 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బస్వాపూర్ గ్రామంలో ఆదివారం రోజున బస్వాపూర్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మాజీ స్పీకర్ శ్రీపాద రావు 88 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.శ్రీపాద రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గా సమర్ధ వంతంగా విధులు నిర్వహించారని,అలాంటి నాయకుని మరణం మంథని ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు.తండ్రి ఆశయ సాధనను ముందుకు తీసుక వెళ్ళడానికి తన తనయుడు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని అన్నాడు.తెలంగాణ రాష్ట్రానికి లక్షల కోట్లు పెట్టుబడులను తీసుకస్తున్నారని తెలిపాడు. ఇలాంటి మంచి నాయకుణ్ణి గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం శ్రీపాద రావు జయంతి ని అధికారికంగా నిర్వహించడం అభినందనీయం అని యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,గ్రామపెద్దలు పాల్గొన్నారు.



# పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీరెడ్డి

### పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి









**పాలకుర్తి నవభూమి మార్చి 02** జిల్లాలోని పాలకుర్తి మండలం వివిధ గ్రామాల కార్యకర్తల కుటుంబాల వివాహ వేడుకలకు, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదివారం హాజరై, నూతన వధూవరులకు నూతన వస్త్రాలు అందజేసి,ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ..ఇలాంటి శుభకార్యాలలో పాల్గొనడం ఆనందకరమని, పార్టీ కార్యకర్తల కుటుంబాల ఆనందంలో భాగస్వామ్యం కావడం సంతోషకరమని పేర్కొన్నారు.అదనంగా, పార్టీ కార్యకర్తల కృషి, నిబద్ధత పార్టీ బలోపేతానికి కీలకమని, కార్యకర్తల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మండల పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

### బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి నవభూమి మార్చి 02** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శివం గార్డెన్ లో బమ్మెర గ్రామానికి చెందిన సిపిఎం జిల్లా నాయకులు సోమసత్యం కుమారుడి వివాహానికి, ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్,మాజీ జెడ్పీటీసి పుస్కురి శ్రీనివాస్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,గాంధీ నాయక్, యువజన నాయకులు మహేందర్ నాయక్,జోగు గోపి,లకావత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# గద్దల నర్సమ్మ చిత్రపటానికి పూలుచల్లి నివాళులర్పించిన యంవీఎఫ్ బలగం

### యంవీఎఫ్ బలగం కుటుంబ సభ్యులు



**పాలకుర్తి నవభూమి మార్చి 02** జిల్లాలోని పాలకుర్తి మండలం వావిలాల గ్రామానికి చెందిన, యంవీఎఫ్ సంస్థ లో వాలంటీర్ గా పనిచేసిన గద్దల వెంకన్న మాతృమూర్తి గద్దల నర్సమ్మ దశదిన కార్యక్రమానికి యంవీఎఫ్ బలగం కుటుంబ సభ్యులు ఆదివారం హాజరై చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు,అనంతరం బాధిత కుటుంబానికి 3100 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొని ఆర్థిక సహాయం అందించిన వారిలో ఎడవెల్లి సోము, గాదెపాక శ్రీనివాస్, గాదెపాక భాస్కర్, ఎండి రబియా, పెనుగొండ స్వరూప, గాడిపెల్లి వెంకన్న, సిహెచ్ శ్రీనివాస్, తోడేటి అంజనేయులు, అనపర్తి స్వరూప, శాంతయ్య, ఇల్లబెల్లి యాకయ్య, విజయ్ కుమార్, ఎడవెల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాద రావు ఆశయ సాధనకు కృషి చేయాలి

### ధన్వాడలో ఘనంగా శ్రీపాద రావు జయంతి వేడుకలు

### కాటారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీటూరి మహేష్

**కాటారం,మార్చి 2 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటా రం మండలం దన్వాడ గ్రామంలో ఆదివారం రోజున మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ స్పీకర్ శ్రీపాద రావు 88 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.శ్రీపాద రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీటూరి మహేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గా సమర్థ వంతంగా విధులు నిర్వహించారని, అలాంటి నాయకుని మరణం మంథని ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు.తండ్రి ఆశయ సాధన ను ముందుకు తీసుక వెళ్ళడానికి తన తనయుడు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని అన్నాడు.తెలంగాణ రాష్ట్రానికి లక్షల కోట్లు పెట్టుబడులను తీసుకస్తున్నారని తెలిపాడు. ఇలాంటి మంచి నాయకుణ్ణి గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం శ్రీపాద రావు జయంతి ని అధికారికంగా నిర్వహించడం అభినందనీయం అని యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.ఈ కార్య క్రమంలో మండల యూత్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు చీటూరి మహేష్ తో పాటుగా యూత్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రయాణికుల సౌకర్యార్థం పాలకుర్తి బస్టాండ్‌కి పలువురి సహాయం



**పాలకుర్తి నవభూమి మార్చి 02** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ లో, మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంట రవీందర్ సహకారంతో, పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ లింగారెడ్డి ఆధ్వర్యంలో..స్థానిక బస్టాండ్లో ప్రయాణికులకు 5 ఫ్యాన్లు,ప్రయాణికులు కూర్చోడానికి బెంచీలను బహుకరించారు.పాలకుర్తి బస్టాండ్ కు మాచర్ల పుల్లయ్య సీసీ కెమెరాలు అందజేత:స్థానిక బస్టాండ్లో రద్దీ ఎక్కువగా ఉన్నందున బస్టాండ్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు,దొంగతనాలు చైన్స్ స్నాచింగ్,మహిళల పట్ల ఈవ్ టీజింగ్ జరగకుండా ఉండడానికి పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు..ఎస్సై లింగారెడ్డి ప్రోత్బలంతో గూడూరు గ్రామానికి చెందిన మాచర్ల పుల్లయ్య మూడు సిసి కెమెరాలు అందజేయగా సీసీ కెమెరాలు ఎస్ఐ లింగారెడ్డి స్థానిక బస్టాండ్‌లో అమర్చినారు.

# టిప్పర్ బైక్ డీ ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు

### అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన కాటారం పోలీసులు



**కాటారం,మార్చి 2 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గారె పల్లి టు మంథని రహదారి పై లారీ ఓనర్స్ అసోసియేషన్ సమీపంలో బొగ్గు లోడ్ తో వస్తున్న లారీ,గారెపల్లి నుండి దేవరాంపల్లి వైపు వెళ్తున్న సైకిల్ మోటర్ ఎదురెదురుగా డీ కొనడంతో బైక్ పై ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలతో రోడ్ పై ఉన్నాడు.లారీ డ్రైవర్ లారీని ప్రక్కకు నిలిపి పరార్ అయ్యాడని స్థానికులు




తెలియజేసారు.స్థానుకులు పోలీస్ లకు సమాచారం ఇవ్వడంతో కాటా రం పోలీస్ లు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని భాధితున్ని అంబులెన్స్ లో మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం ప్రమాదం జరిగిన వ్యక్తి దేవరాంపల్లి దగ్గరి గోపాల్ పూర్ గ్రామ వాసిగా తెలిపారు.పోలీస్ లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మహాముత్తారం మార్చి2 నవభూమి:** మహాముత్తారం ఫీడర్ పరిధిలో తేది: 03.03.2025 రోజున 11%ఎజ% మహాముత్తారం ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమ్మత్తులు మరియు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం జరుగుతుంది కాబట్టి ఉదయం 7గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని మహాముత్తారం ఎఈ, ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

# కబడ్డీ నేర్చుకుంటున్న విద్యార్థులకు శ్రీనివాసులు లైట్స్ వితరణ



**శ్రీరంగపూర్-నవభూమి మార్చి 02** ఆదివారం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలఆవరణలో గత కొన్ని రోజుల నుండి కబడ్డీ కొచ్ ప్రవీణ్ ఆధ్వర్యంలో స్థానికంగా వుండే విద్యార్థులకు కబడ్డీ ప్రాక్టీసు చేయిస్తు ఉన్నత విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరుగుతుంది. గతంలో కూడా ఈ విద్యార్థులు వివిధ కబడ్డీ పోటీలలో పాల్గొని బహుమతులు కూడా గెలుపొందడం జరిగింది.ఇట్టి కబడ్డీ ప్రాక్టీసు పాఠశాల టైం అయిపోయిన తర్వాత జరుగుతుంది. ఎక్కువ సమయం ఉదయం తెల్లవారుజామున, సాయంత్రం ప్రాక్టీసు చెయ్యడానికి లైట్ లేకపోవడం వల్ల కొంత అసౌకర్యంగా వుంది అని కబడ్డీ కోచ్ ప్రవీణ్ %ణ% శ్రీనివాసులుకి విన్నవించగా వారు వెంటనే స్పందించి కబడ్డీ నేర్చుకునే విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని లైట్స్ ఇప్పియ్యడం జరిగింది. ఈ సందర్భంగా డి శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థుల ఆత్మస్థైర్యం పెరుగుతుందని, స్కిల్ డెవలప్మెంట్, ఫిజికల్ డెవలప్మెంట్ బాగుంటుందని, చురుకుదనం పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు వాళ్ళ ప్రతిభను ముందుకు తీసుకెళ్లాలని నా యొక్క ఆకాంక్ష అది మీరు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ముందు కూడా నా వంతు సహకారం తప్పకుండా ఉంటుందని తెలిపారు. లైట్స్ ఇప్పియ్యడం పట్ల కబడ్డీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు డి శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు రేపల్లే బీసన్న , జె రాము, కేశపాగ నాగేష్, విద్యార్థులు కబడ్డీ ప్లేయర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి సందర్భంగా నివాళులర్పించిన

## నేతకాని జాతీయ యువజన సంఘం అధ్యక్షుడు గోమాసే సచిన్



**మహాముత్తారం మార్చి2 నవభూమి:** రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ ఆనాటి మంథని శాసనసభ్యులు స్వర్గీయులు దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి సందర్భంగా నేతకాని జాతీయ యువజన సంఘం అధ్యక్షులు గోమాసే సచిన్ తన నివాసంలో శ్రీపాదరావుకు నివాళులు అర్పించారు. మరువదు శ్రీపాద నిను ఈ ప్రాంత ప్రజా అని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.

## కల్వకుర్తి పట్టణంలోని ఫుట్ పాత్ షెడ్డులను

# స్థానికులకే కేటాయించాలి

◆ దరఖాస్తు తేదీని పొడిగించాలి : కల్వకుర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్







**కల్వకుర్తి,మార్చ్01,నవభూమి:-** కల్వకుర్తి మున్సిపాలిటీలోని జూనియర్ కళాశాల ఎదురుగా చిరు వ్యాపారస్తుల కొరకు నిర్మించిన ఫుట్ పాత్ షెడ్డులను స్థానిక బిజెపి నాయకులు శనివారం రోజు సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఫుట్ పాత్ షెడ్డులను నిర్మించి మూడేళ్లు కావస్తుంది గత ప్రభుత్వ హయాంలో నిర్మించినప్పటికీ అప్పటి పాలకుల నిర్లక్ష్యం వలన వీధి వ్యాపారులకుకేటాయించలేకపోయారు,ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపుగా సంవత్సరంన్నర కావస్తున్నా వీధి వ్యాపారులకు షెడ్డులనుఅందించలేక పోయారు,ఒకవైపు అసంపూర్తిగా వదిలేశారు అని తెలిపారు.ఇంకా కొన్నిపనులు అలాగే ఉన్నాయి,గత పాలకవర్గం దిగిపోయిన వెంటనే ఇప్పుడు హడావుడిగా షెడ్డుల పంపకానికి మున్సిపాలిటీ అధికారులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు.నోటీసులో ఎలాంటి నియమ నిబంధనలు తెలుపకుండా వ్యాపారులను అయోమయానికి గురిచేస్తున్నారు అని కల్వకుర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు బాబీ దేవ్ అన్నారు.చాలామంది వీధి వ్యాపారులకు నోటీసు వచ్చిన సంగతి కూడా తెలియదు కాబట్టి గడువు తేదీని మరికొన్ని రోజులు పొడిగించాల్సిందిగా కోరుతున్నాం అని అన్నారు.అలాగే దాదాపు 40 ఏళ్లుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు వ్యాపారాలు నడిపిన స్థానికులకే షెడ్డులను ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం అని బాబీ దేవ్ తెలిపారు.స్థానిక వీధివ్యాపారులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పారదర్శకంగా కేటాయింపు పద్ధతిని పాటించాలిలేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ తరపున పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండెల రామచంద్రారెడ్డి, గుర్రాల రాంభూపాల్ రెడ్డి, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేంద్ర గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల శేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మేంబర్ బృంగివివేకానంద, మాజీ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ మాయని రాజశేఖర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ లక్ష్మీనరసింహ, నాయకులు సాయికుమార్, వాకిటి శ్రీకాంత్, అరవింద్ రెడ్డి,తౌడోజు అఖిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత,నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా జాబ్ మేళ

- ◆ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్- సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- ◆ ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధుల ఆధ్వర్యంలో విజయవంతంగా మహిళా జాబ్ మేళా
- ◆ బ్నిపెద్దఎత్తున పాల్గొన్న ఆమనగల్ పట్టణ, పరిసర గ్రామాల నిరుద్యోగ మహిళలు

**కల్వకుర్తి,ఫిబ్రవరి 2,నవభూమిన్యూస్:-** త్వరలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని మండలాల్లో మహిళా జాబ్ మేళ ద్వారా రిక్రూట్మెంట్ డ్రైవ్స్బి నిర్వహించి అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం అని టాస్క్ సి ఓ ఓ అచట ఫౌండేషన్ చైర్మన్ రెడ్డి తెలిపారు.ఆమనగల్ పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మహిళా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతమైంది,ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపనీ ప్రతినిధుల బృందం,జాబ్ మేళలో పాల్గొన్న ఆమనగల్ పట్టణ మరియు గ్రామాల మహిళల నుండి అప్లికేషన్స్ స్వీకరించడం జరిగింది. త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో మహిళా జాబ్ మేళలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నామని తెలిపారు.ఈ సంధర్భంగాటాస్క్ - సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..ముఖ్యంగా ఇంత మంచి అవకాశాన్ని కల్వకుర్తి నియోజకవర్గ మహిళలకు అందుబాటులోకి తెచ్చిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ వారికి ధన్యవాదాలు తెలుపుతూ...మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి, వారికి ఆర్థిక భరోసాను అందించి, వారు అన్ని రంగాలలో ముందుండి మహిళా సాధికారత సాధించడానికి తన వంతుగా కృషి చేస్తాననిఈ జాబ్ మేళకు విచ్చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న నిరుద్యోగ మహిళలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.జాబ్ మేళాలో పాల్గొన్న నిరుద్యోగ మహిళలు మాట్లాడుతూమహిళల కోసం ఇంత గొప్ప కార్యక్రమం చేపట్టి, మహిళల ఎదుగుదలకు గొప్ప సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి,ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళలు, ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ప్రతినిధుల బృందంలో పాటుటాస్క్ సిబ్బంది, మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



